# సల్లసుత్తం

1. అనిమిత్తమనఞ్ఞాత, మచ్చానం ఇధ జీవితం
కసిరం చ పత్తం చ, తం చ దుక్ఖేన సఞ్ఞాతం

2. న హి సో ఉపక్కమో, అత్థి, యేన జాతా న మియ్యరే
జరమ్పి పత్వా మరణం, ఏవం ధమ్మా హి పాణినో

3. ఫలానమివ పక్కానం, పాతో పతనతో భయం
ఏవం జాతానం మచ్చానం, నిచ్చం మరణతో భయం

4. యథా పి కుమ్భకారస్సకతా మత్తికభాజనా
సబ్బే భేదనపరియన్తా, ఏవం మచ్చాన జీవితం

5. దహరా చ మహన్తాచ, యే బాలా యే చ పండితా
సబ్బే మచ్చువసం యన్తి, సబ్బే మచ్చు పరాయణా

6. తేసం మచ్చుపరేతానం, గచ్ఛాత పరలోకతో
న పితా తాయతే పుత్తం, ఞ్ఞాతి వా పన ఞ్ఞాతకే

—

7. పేక్ఖతం యేవ ఞ్ఞాతీనం పస్స లాలపతం పుథు
ఏవమేకోవ మచ్చానం, గోవజ్ఝో వియ నియ్యతి

8. ఏవమబ్భాహతో లోకో, మచ్చునా చ జరాయచ
తస్మా ధీరాన సోచన్తి, విధిత్వా లోకపరియాయం

9. యస్స మగ్గం న జానాసి, ఆగతస్స గతస్స వా
ఉభో అన్తే అసమ్పస్సం, నిరత్థం పరిదేవసి

10. పరిదేవయ మానో చే, కఞ్చిదత్థం ఉదబ్బహె
సమ్మూళ్హో హింసమత్తానం, కయిరా చేనం విచక్ఖణో

11. నహి రుణ్ణేన సోకేన, సన్తిం పప్పోతి చేతసో
బియ్యస్సు ప్పజ్జతే దుక్ఖం, సరీరం చుపహఞ్ఞతి

12. కిసో వివణ్ణో భవతి, హింసమత్తాన మత్తనా
నతేన పేతా ఫాలేన్తి, నిరత్థా పరిదేవనా

13. సోకమప్పజహం జన్తు, భియ్యో దుక్ఖం నిగచ్ఛతి
అనుత్థునన్తో కాలకతం సోకస్స వసమన్వగూ

14. అఞ్ఞాపి పస్స గమినే, యథా కమ్మూపగే నరే
మచ్చునో వసమాగమ్మ, ఫన్దన్తే చిధ పాణినో

15. యేన యేన హి పఞ్ఞన్తి, తతో తం హోతి అఞ్ఞథా
ఏతాదిసో వినాభావో, పస్స లోకస్స పరియాయం

16. అపి వస్ససతం జీవే, భియ్యో వా పన మానవో
ఞాతి సఙ్ఘా వినా హోతి, జహాతి ఇధ జీవితం

17. తస్మా అరహతో సుత్వా, వినేయ్య పరిదేవితం
పేతం కలాకతం దిస్వా, న సో లబ్భామయా ఇతి

18. యథా సరణ మాదిత్తం, వారినా పరినిబ్బయే
ఏవమ్పి ధరో సప్పఞ్ఞో, పణ్డితో కుసలో నరో
ఖిప్పముప్పతితం సోకం, వాతో తూలం ' వ ధంసయే

19. పరిదేవం పజప్పం చ, దోవనస్సం చ అత్తనో
అత్తనో సుఖమేసానో, అబ్బహే సల్లమత్తనో

20. అబ్బూళ్ హసల్లో అసితో, సన్తిం పప్పుయ్య వేతసో
సబ్బసోక అతిక్కన్తో, అసోకో హోతి నిబ్బుతో తి

# సల్లసుత్తం

1. ఇక్కడ మనుష్య జీవనం అనిమిత్తం, అజ్ఞాతం, కఠినం, అల్పం. అది కూడా దుఃఖంతో కూడుకొన్నది.

2. జన్మించిన ప్రజలు మరణించకుండా ఉండే పద్ధతి ఏదీలేదు. ముసలితనం ప్రాప్తించికూడా మరణించవలసి ఉంటుంది. ప్రాణుల యొక్క స్వభావమే అది.

3. పండిన ఫలాలు ఏ విధంగా అయితే ఉదయం రాలిపోతాయనే భయం కలుగుతుందో అదే విధంగా జన్మించిన ప్రాణులకు నిత్యం మృత్యుభయం కలుగుతుంది.

4. కుమ్మరిద్వారా చేసిన మట్టిపాత్రలు ఏ విధంగా విరిగి పోతాయో, అదే విధంగా ప్రాణుల జీవనం ఉంటుంది.

5. తరుణ వయస్కులు, పెద్దలు, పిల్లలు, బుద్ధిమంతులందరూ మృత్యు వశులై పోతారు. అందరికీ మృత్యువు ప్రాప్తిస్తుంది.

6. మృత్యువు అధీనంలో, పరలోకం వెళుతున్న సమయంలో తండ్రి-కొడుకును రక్షించలేడు. సోదరుడు బంధువును, సోదరులు బంధువులను రక్షించలేరు.

7. సోదరులను, బంధువులను, నానా విధాలైన విలాపములను చూసి కూడా మృత్యువు ప్రాణులను వధించుటకు తీసుకొను పోవు మాదిరిగా ఒంటరిగానే తీసుకొనిపోవును.

8. ఈ విధంగా ఈ లోకం మృత్యువుతోను, ముసలితనం తోను పీడింపబడుతున్నది. అందుకనే ధైర్యవంతులు ప్రపంచ స్వభావాన్ని తెలుసుకొని శోకించరు.

9. ఎవరు ఎలా వస్తారో, పోతారో తెలియదు. ఈ రెండింటి అంతు తెలియనప్పుడు విలపించుట వ్యర్థం.

10. ఒకవేళ విలపించుటలో తమకు ఏదేని కొంచెం ఊరట దొరికితే, బుద్ధిమంతులు తమను తాము దుఃఖింప చేసుకొంటూ అలా చేయవచ్చు.

11. ఏడ్పుటవలన, శోకించుటవలన మనస్సుకు శాంతి దొరకదు సరికదా అధిక దుఃఖం కలుగుతుంది. శరీరం పీడింపబడుతుంది.

12. తనంత తాను పీడించుకొనే వ్యక్తి కృశించి, కురూపి అవుతాడు. దానివలన చనిపోయిన వారికి ఉపయోగం ఉండదు. విలపించుట నిరార్థకం.

---

13. శోకాన్ని వీడని వ్యక్తులు, అత్యధిక దుఃఖాన్ని పొందుతారు. చనిపోయిన వ్యక్తులకోసం బాధపడుతూ శోకవశంలో పడతారు.

14. వారి కర్మాను సారంగా మరణించవలసిన ఇతర మనుష్యులను, మృత్యువశంలో పడి ఇక్కడ కొట్టు మిట్టాడుతున్న ప్రాణులను చూడు.

15. ఏఏ మాటలను మనుష్యులు మంచివని అనుకుంటారో అవి వారికి వ్యతిరేకమౌతాయి. ~~ఈ~~ విధమైన వియోగాన్ని, లోక స్వభావాన్ని చూడు.

16. ఒకవేళ మనుష్యులు వందసంవత్సరాలకు పైబడి జీవించి నప్పటికీ సోదరులను, బంధువులను విడిచి ఇక్కడి జీవితాన్ని విడిచి పెడతారు.

17. మరణించిన వ్యక్తి శరీరాన్ని చూసి, అతను తిరిగి నన్ను కలువలేడు అని భావించు. కాబట్టి విజ్ఞుల ఉపదేశాలను విని విలపించుట విడువవలెను.

18. ఏ విధంగా అయితే నిప్పంటుకొన్న ఇంటిని నీటితో తడిపి వేస్తారో అదే విధంగా ధీరులు, ప్రజ్ఞావంతులు, బుద్ధిమంతులు, మంచివారు, దూదిని గాలి లేపునట్లుగా, ఉద్భవించిన శోకాన్ని త్వరితంగా పోగొట్టుకొంటారు.

19. తన సుఖాన్ని కోరుకొనే వ్యక్తి ఆరోగ్య దృష్ట్యా ఏడ్పుట, విలపించుట, మానసికంగా దుఃఖించుట మానివేస్తాడు.

20. శల్యరహితుడు అనాసక్తుడు, మనశ్శాంతి ప్రాప్తించిన వాడు, సర్వశోకాలను దూరం చేసుకొన్న శోకరహితుడు శాంతిని పొందుతాడు.